క్లుప్తంగా

బీజేపీ ఐటీ సెల్ కో-కన్వీనర్‌గా భాస్కర్ రెడ్డి



సుభాష్‌నగర్: బీజేపీ ఐటీ సెల్ జిల్లా కో-కన్వీనర్‌గా భాస్కర్‌రెడ్డిని నియమించినట్లు ఐటీ సెల్ జిల్లా అధ్యక్షుడు నరేష్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బీజేపీ అర్బన్ కార్యాలయంలో భాస్కర్‌రెడ్డికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణ నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధన్‌పాల్ మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో సోషల్ మీడియా కీలకపాత్ర పోషించనుందన్నారు. ప్రతి విషయాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లాలని సూచించారు. కాగా తన నియమకానికి కృషి చేసిన ఎంపీ అర్వింద్, రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, నాయకులు ధన్‌పాల్ సూర్యనారాయణ, బస్వా లక్ష్మీనర్సయ్యకు భాస్కర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పంచరెడ్డి లింగం, జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్, కార్పొరేటర్లు అశిష్, లక్ష్మీనారాయణ, మాస్టర్ శంకర్, వినోద్‌రెడ్డి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ గ్రంథాన్ని ఉచితంగా అందించాలి



ధర్పల్లి: భారత రాజ్యాంగ గ్రంథాన్ని దేశ పౌరులందరికీ ఉచితంగా అందజేయాలని డీఎస్‌పీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలో గాంధీ చౌక్ వద్ద శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ గంగాసాగర్‌కు వినతి పత్రం అందజేశారు. నాయకులు ప్రశాంత్ మహరాజ్, కిషన్, మహిపాల్, రమేశ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



మోపాల్: నగర శివారులోని బోర్గాం(పి)లో గల విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు రాంమోహనచారి తల్లి ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనచారి శుక్రవారం పరామర్శించారు. ఆమె మృతికి గల కారణాలు తెలుసుకొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట సంఘం ప్రతినిధులు ఉన్నారు.

నూతన కారు ఆవిష్కరణ



నిజామాబాద్ అర్బన్: నగరంలోని వరుణ్ మోటార్స్ షోరూంలో శుక్రవారం నూతన కారును ఆవిష్కరించారు. సూపర్ క్యారీ వెహికిల్‌ను ఆవిష్కరించారు. ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీటీసీ వెంకటరమణ విచ్చేశారు. ఆవిష్కరించి అనంతరం ఆయన మాట్లాడుతూ.. సరికొత్త సూపర్ క్యారీ చాలా బాగుందన్నారు. ఈ వాహనం అన్ని విధాలుగా వినియోగదారులకు సౌకర్యంగా ఉంటుందన్నారు. వరుణ్ మోటార్స్ సీఈవో రమణ గుప్తా, కమర్షియల్ సేల్స్ మేనేజర్ సీత శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ట్రేడ్ లైసెన్సు తప్పనిసరి

బోధన్‌టౌన్(బోధన్): తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ చట్టం-2019 ప్రకారం బోధన్ మున్సిపాలిటీ పరిధిలోని వ్యాపార నిర్వాహకులు ఈ నెల 31 లోపు నూతన ట్రేడ్ లైసెన్స్, ఇది వరకే ఉన్నవారు రెన్యూవల్ చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్ సూచించారు. లైసెన్స్ వారి వ్యాపార సముదాయాలను మూసివేస్తామని హెచ్చరించారు.

'బెల్టు'పై చర్యలు తీసుకోవాలి

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని రాకాసీపేట్ కాలనీలో బెల్టు షాపులను తక్షణమే తొలగించాలని గ్రామాభివృద్ధి కమిటీ ప్రతినిధులు డిమాండ్ చేశారు. శుక్రవారం ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ రూప్‌సింగ్‌కు వినతి పత్రం అందజేశారు.

హరితహారానికి మొక్కలు సిద్ధం

- మండలంలో 21 నర్సరీల ఏర్పాటు
- ప్రణాళికను సిద్ధం చేసిన అధికారులు



హోన్నాజీపేట్ నర్సరీలో పెరుగుతున్న మొక్కలు

ధర్పల్లి: ఏటా హరితహారంలో నాటుతున్న మొక్కలు పెరిగి చెట్లుగా ఎదగడంతో గ్రామాల్లో పచ్చదనం కనువిందు చేస్తోంది. పల్లెల్లో, రహదారుల వెంట నాటిన మొక్కలు నీడనిస్తున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హరిత తెలంగాణగా మార్చేందుకు ప్రతి గ్రామంలో నర్సరీలను ఏర్పాటు చేశారు. వానాకాలం ప్రారంభం కాగానే 9వ హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటేందుకు అధికారులు సన్నద్ధం అవుతున్నారు. దానికి సరిపడా మొక్కలను నర్సరీలో సిద్ధం చేశారు.

2.52 లక్షల మొక్కలు నాటేందుకు..

ధర్పల్లి మండలంలో ఈ ఏడాది వర్షాకాలంలో 2 లక్షల 52 వేల మొక్కలు నాటేందుకు అధికారులు ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు. 22 గ్రామ పంచాయతీలో మొక్కలు పెంచేందుకు 21 నర్సరీలను ఏర్పాటు చేశారు. ఒక్కొక్క నర్సరీలో 12 వేల మొక్కల చొప్పున మండలంలో మొత్తం 2 లక్షల 52 వేల మొక్కలను గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా నర్సరీలలో పెంచుతున్నారు. నర్సరీలో మొక్కల సంరక్షణకై అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. మొక్కలకు ఉదయం, సాయంత్రం నీరు పట్టించడం, పిచ్చి మొక్కలు లేకుండా కూలీలతో కలుపు తీయించడం వంటి పనులను చేపడుతున్నారు. నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యదర్శులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వాటి సంరక్షణ కోసం చర్యలు తీసుకుంటున్నారు.

ఈ మొక్కలకు ప్రాధాన్యం

గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలో గులాబీ, మల్లె, గన్నేరు, జామ, ఉసిరి, నిమ్మ, దానిమ్మ, బొప్పాయి, బాదం, అల్లనేరేడు, ఆకాశమల్లి వంటి 20 రకాలపైగా మొక్కలు పెరుగుతున్నాయి. హరితహారంలో ఎక్కువగా ఈ మొక్కలు నాటేందుకు ప్రాధాన్యం ఇస్తున్నారు.

నాటిన ప్రతి మొక్కను సంరక్షిస్తాం



మండలంలో హరితహారం కార్యక్రమానికి సరిపడా మొక్కలను నర్సరీలో పెంచుతున్నాం. వర్షాలు ప్రారంభం కాగానే గ్రామాల్లో మొక్కలు నాటేందుకు ప్రణాళికను సిద్ధం చేశాం. నాటిన ప్రతి మొక్కను సంరక్షించేందుకు చర్యలను చేపడతాం.

– లక్ష్మణ్, ఎంపీడీవో, ధర్పల్లి

నత్తనడకన డివైడర్ల నిర్మాణం

- రోడ్డు మీదే ఇసుక, రాళ్లు వదిలేసిన వైనం
- పట్టించుకోని అధికారులు



ముబారక్‌నగర్‌లో సగం రోడ్డు ఆక్రమించిన రాళ్లు, ఇసుక

నిజామాబాద్‌నాగారం: నగరంలో ముబారక్‌నగర్ నుంచి సుజిత్ ఫ్యాక్టరీ వరకు రోడ్డు మధ్యలో చేపట్టిన డివైడర్ల నిర్మాణం నత్తనడకన సాగుతోంది. రూ.కోటి 10 లక్షల వ్యయంతో 1.4 కిలో మీటర్ల పొడవున పనులు చేపట్టారు. నాలుగు నెలల నుంచి మూడు అడుగుల ముందుకు.. ఆరడుగుల వెనక్కి అన్న చందంగా పనులు సాగుతున్నాయి. ఆర్మూర్ రోడ్‌లోని లక్ష్మీప్రియనగర్ నుంచి విజయ్ హైస్కూల్ వరకు పనులు వేగంగానే సాగాయి. ఇక్కడి నుంచి పనుల్లో ఆ కాంట్రాక్టర్ పూర్తిగా అలసత్వం ప్రదర్శించారు. సుమారు రెండు నెలల పాటు పనులు నెమ్మదించాయి. రోడ్డు మీదే ఇసుక, రాళ్లు, సిమెంట్ ఇష్టారాజ్యంగా పడేశారు. వాహనదారులకు ఇక్కట్లు ఎదురైనా అలాగే రాకపోకలు సాగించారు. పనుల్లో కూడా నాణ్యత లోపించింది. నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

పనులు త్వరగా పూర్తి చేయిస్తాం

పనులు వేగంగా ప్రారంభమయ్యాయి. కాంట్రాక్టర్ తీవ్ర అనారోగ్యానికి గురి కావడంతో పనుల్లో వేగం తగ్గింది. పర్యవేక్షణ చేసి పనులు పకడ్బందీగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటాం.

– ప్రవీణ్, ఆర్‌అండ్‌బీ డిప్యూటీ ఈఈ

మున్సిపల్ డ్రైవర్లకు సీఐటీయూ మద్దతు



మద్దతు తెలుపుతున్న సీఐటీయూ నాయకులు

ఖలీల్‌వాడి/నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న డ్రైవర్లను బూతులు తిడుతూ అనుచిత వ్యాఖ్యలు చేసిన జవాన్‌పై చర్య తీసుకోవాలని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారం రోజులైనా స్పందించకపోవడంతో శుక్రవారం డ్రైవర్లు డీఆర్సీలో వాహనాలను నిలిపివేసి ఆందోళన నిర్వహించారు. ఆందోళనకు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర కార్యదర్శి మల్యాల గోవర్ధన్ మద్దతు పలికారు. మున్సిపల్ కమిషనర్ స్పందించి రాతపూర్వక హామీ ఇవ్వడంతో డ్రైవర్లు ఆందోళనను విరమించారు. కార్యక్రమంలో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు భూపతి, కార్యదర్శి ఏక్‌నాథ్, కోశాధికారి లక్ష్మణ్, సీఐటీయూ నాయకులు చంద్ర సింహ, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

కూలీల డబ్బులు సకాలంలో చెల్లించాలి



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న భూపతి రెడ్డి

ఇందల్వాయి: సకాలంలో కూలి డబ్బులు రావడం లేదని మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఇందల్వాయి గ్రామానికి చెందిన ఉపాధి కూలీలు నిరసన తెలపడంతో మాజీ ఎమ్మెల్సీ, కాంగ్రెస్ పార్టీ రూరల్ ఇన్‌చార్జి డా.భూపతి రెడ్డి శుక్రవారం ఇందల్వాయి గ్రామానికి వెళ్లి కూలీలతో మాట్లాడారు. సకాలంలో డబ్బులు చెల్లింపులు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడారు. కూలీలకు అన్యాయం జరగకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలన్నారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్ తల్లి ప్రమాదానికి గురవడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. డీసీసీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి శేఖర్ గౌడ్, కర్సం మోహన్, సుధాకర్, లారి గంగారెడ్డి, ఒడ్డె రాజు, నవీన్ గౌడ్ ఉన్నారు.

31న హరిదా రచయితల సంఘం మహాసభ



మాట్లాడుతున్న సంఘం అధ్యక్షుడు దేవేందర్

నిజామాబాద్ సిటీ: జిల్లా కేంద్రంలోని కంఠేశ్వర్ బైపాస్‌రోడ్డు హోటల్ లహరి ఇంటర్నేషనల్‌లో రవ్వా శ్రీహరి-గుమ్మన్నగారి బాల శ్రీనివాసమూర్తి స్మారక వేదికన హరిదా రచయితల సంఘం మహాసభ సందర్భంగా ఈ నెల 31న సాహిత్య పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్ తెలిపారు. శుక్రవారం నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో దేవేందర్ మాట్లాడుతూ.. గతంలో డాక్టర్ సామల సదాశివ, ఆచార్య ఎన్.గోపి, డాక్టర్ నందిని సిద్ధారెడ్డి, డాక్టర్ నాళేశ్వరం శంకరం అందుకున్న " సరస్వతీరాజ్ హరిదా తెలంగాణ విశిష్ట సాహిత్య పురస్కారం" ప్రముఖ గజల్, గీత, ఆధ్యాత్మిక కీర్తనల రచయిత వి.నరసింహ రెడ్డికి ప్రదానం చేస్తూ ఆయనకు "ఇందూరు అన్నమయ్య " బిరుదును అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ, కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా, గౌరవ అతిథులుగా ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ బిగాల, ఆత్మీయ అతిథిగా తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్‌లు పాల్గొంటారని తెలిపారు. వారితో పాటు పలువురికి సాహిత్య పురస్కారాలు ప్రదానం చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా "సామరస్య జీవనంలో సాహితీవేత్తల కర్తవ్యం" అనే అంశంపై కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసర్ల నరేశ్‌రావు, గంట్యాల ప్రసాద్, తిరుమల శ్రీనివాస్ ఆర్య, మద్దుకూరి సాయిబాబు, నరాల సుధాకర్, గుత్ప ప్రసాద్, గంగాధర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కంఠేశ్వర్ ఈవోను సస్పెండ్ చేయాలి

ఖలీల్‌వాడి: నగరంలోని నీలకంఠేశ్వర్ ఈవో వేణును సస్పెండ్ చేయాలని నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ అధ్యక్షులు దేవాదేయ సహాయ కమిషనర్‌కు లేఖ రాసినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. ఆలయంలో ఉత్సవ విగ్రహాలకు పుష్కరిణిలో జలాభిషేకం సమయంలో ఈత కొట్టిన ఈవో వేణును సస్పెండ్ చేయాలని, మందిరంలోని కోనేరులో ఈవో స్విమింగ్ పూల్‌లో ఈత కొట్టినట్లు ఈదడం మందిర అపవిత్రతకు మూలమన్నారు. ఈ విషయాన్ని దేవాదాయ సహాయ కమిషనర్ సీరియస్‌గా తీసుకొని కారకుడైన ఈవోను సస్పెండ్ చేయాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని కోరారు.

టీయూ ఎన్‌టీఎస్‌ఏ కమిటీ ఎన్నిక



తెయూ(డిచ్‌పల్లి) : తెలంగాణ యూనివర్సిటీ నాన్ టీచింగ్ స్టాఫ్ అసోసియేషన్ (టీయూఎన్‌టీఎస్‌ఏ) నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా బి సాయాగౌడ్, ఉపాధ్యక్షులుగా జి విజయలక్ష్మి, జనరల్ సెక్రెటరీగా బి భాస్కర్, జాయింట్ సెక్రెటరీగా బి వినోద్‌కుమార్, కోశాధికారిగా ఎస్ జ్యోతి, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఉమారాణి, ఈసీ మెంబర్లుగా ఎ మనోహర్‌గౌడ్, శ్రీవాణి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా ఫైనాన్స్ ఆఫీసర్ ఖాదర్ మొయినుద్దీన్ వ్యవహరించా రు. ఈ కమిటీ మూడేళ్లు కొనసాగనుంది. కమిటీ సభ్యులను వీసీ రవీందర్‌గుప్తా, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ కనకయ్య అభినందించారు.

ఉపాధి కోసం యువత ఉద్యమించాలి



బోధన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పాలనా విధానాల కారణంగా నిరుద్యోగ సమస్య తీవ్రమవుతోందని, ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం యువత ఉద్యమించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి భాస్కర్ అన్నారు. పాలక వర్గాలు ఎన్నికల సమయంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే యువతను మోసం చేస్తున్నాయని, వారిని ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయని ఆరోపించారు. శుక్రవారం బోధన్‌లో నిర్వహించిన ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్) జిల్లా 7వ మహాసభలో ప్రారంభ ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్వేష రాజకీయాలకు దూరంగా ఉండాలన్నారు. పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు పుట్ట వరదయ్య మాట్లాడుతూ.. భగత్‌సింగ్, ఆజాద్ చంద్రశేఖర్, అల్లూరి సీతారామరాజులాంటి వీరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం అమర వీరులకు ఘనంగా నివాళులర్పించారు.

ఆధ్యాత్మికం

వైభవంగా పెద్దమ్మ తల్లి బోనాల పండుగ



జక్రాన్‌పల్లి: పడకల్‌లో శుక్రవారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి బోనాల పండుగ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. శివసత్తుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. గ్రామంలోని ప్రధాన కూడలిలో నుంచి మహిళలు బోనాలను ఊరేగించారు. పెద్దమ్మ ఉత్సవాలలో భాగంగా బోనాలను ప్రత్యేకంగా తయారు చేసి ఊరేగించారు. కార్యక్రమంలో సీఐ నాగేష్, ముదిరాజ్ సంఘ పెద్దలు జుంగల పవన్, ఈర్ల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

గుండారంలో పెద్దమ్మతల్లి విగ్రహ పునఃప్రతిష్ఠ



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం గుండారంలో శుక్రవారం ఘనంగా పెద్దమ్మతల్లి విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవం జరిగింది. గ్రామ శివారులో గల ఆలయంలో గతంలో ప్రతిష్ఠించిన విగ్రహం స్థానంలో నూతన విగ్రహాన్ని పునః ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా మూడు రోజుల పాటు వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మణ్ రావు, ఉప సర్పంచ్ శంకర్‌రెడ్డి, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు అంకాల గంగాధర్, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం



నిజామాబాద్ సిటీ: నగరంలో ఇంటింటా వీరబ్రహ్మేంద్రస్వామి- గోవిందమాంబల కల్యాణం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం నిజామాబాద్ డివిజన్ ప్రధాన కార్యదర్శి విశ్వరోజు శ్రీనివాసాచార్య భాగ్యలక్ష్మి దంపతుల ఇంట్లో వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంబల కల్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. సనాతన హిందూ ధర్మ పరిరక్షణ కోసం జగద్గురు దంపతుల కల్యాణం ప్రతినెల ఒకరి ఇంట నిర్వహిస్తామని విశ్వకర్మ ఉద్యోగుల సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు రాఘవాపురం గోపాలకృష్ణాచార్య తెలిపారు.

ఆంజనేయ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం గుండారంలో శుక్రవారం 16 ఫీట్ల ఎత్తుతో ఆంజనేయ విగ్రహం ఏర్పాటు చేసేందుకు భూమి పూజ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ లక్ష్మణ్ రావు, ఉపసర్పంచ్ శంకర్‌రెడ్డి, ఎంపీటీసీ అంకాల గంగాధర్‌లు, వీడీసీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



గుండారంలో భూమిపూజ చేస్తున్న గ్రామస్తులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న 2005-06 బ్యాచ్ విద్యార్థులు

సిరికొండ: మండలంలోని పెద్దవాల్గోట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06లో పదో తరగతి పూర్తిచేసిన విద్యార్థులు శుక్రవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా చాలా రోజులకు ఆనాటి విద్యార్థులందరూ కలుసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. అనంతరం ఆనాడు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు సన్మానం చేశారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి



మాట్లాడుతున్న అడ్లూరి శ్రీనివాస్

పెర్కిట్(ఆర్మూర్): రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అధికారం సాధించడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాలని ఆ పార్టీ జిల్లా అభివృద్ధి సమన్వయ కమిటీ సభ్యుడు అడ్లూరి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. పెర్కిట్‌లో శుక్రవారం నిర్వహించిన బీజేపీ పట్టణ కార్యవర్గ సమావేశానికి అడ్లూరి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ అధిష్టానం అభ్యర్థులుగా ఎవరిని ప్రకటించినా పాత, కొత్త అనే తేడా లేకుండా గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. అలాగే ఈ నెల 30 నుంచి నెల రోజుల పాటు నిర్వహించే మహాజన్ సంపర్క్ అభియాన్ యోజనలో భాగంగా ప్రధాని మోదీ 9 ఏళ్ల పాలనలో సాధించిన విజయాలను గడపగడపకూ చేరవేయాలన్నారు. తెలంగాణ అసెంబ్లీతో పాటు ఆర్మూర్ మున్సిపాలిటీలో సైతం బీజేపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ నర్సింహా రెడ్డి పాల్గొన్నారు.

సమాచారం..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని 4వ శనివారం సందర్భంగా ముబారక్‌నగర్ డి-5 సెక్షన్ పరిధిలో ఉదయం 8 గంటల నుంచి 11 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్-2 ఏడీఈ తోట రాజశేఖర్ తెలిపారు. ముబారక్‌నగర్ ఉపకేంద్రం పరిధిలోని ముబారక్‌నగర్, సుజిత్ ఫ్యాక్టరీ, ఆర్టీసీ కాలనీ, విజయ హైస్కూల్, శ్రీనివాస్ నగర్, వివేకానంద నగర్, కారేపల్లి ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందన్నారు.

మత్తు పదార్థాలపై అవగాహన

ఎడపల్లి(బోధన్): ఠాణా గ్రామంలో ఎడపల్లి పోలీసులు మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. కుటుంబసభ్యులు యువకులపై దృష్టి పెట్టాలన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలతో అనారోగ్యంతో ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. వాహనాలపై వెళ్లేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,250	వెండి (కిలో)	74,200
22 క్యారెట్స్	57,396		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	క్యాప్సికం	50	70
బెండకాయ	20	40	గాజరుగడ్డ	35	50
బీరకాయ	30	50	పచ్చిమిర్చి	40	60
దొండకాయ	10	20	దోసకాయ	15	30
బీర్నీసుకాయ	80	100	ఆలుగడ్డ	15	30
కాకరకాయ	35	50	గోబిగడ్డ	10	20
వంకాయ	30	50	గోబిపువ్వు	25	50
పాలకూర	40	60	బీట్‌రూట్	25	50
మెంతికూర	50	70	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	40	60	చిక్కుడుకాయ	40	60
పుదీనా	30	50			

– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1: మేమ్ ఫేమస్ 10.30, 01.25; 2018(తెలుగు) - 4.20, 10.20; బిచ్చగాడు-2 - 07.25

స్క్రీన్-2: 2018(తెలుగు) -01.30,07.30; ది కేరళ స్టోరీ (తెలుగు); మేమ్ ఫేమస్ 10.30

స్క్రీన్-3: 2018(తెలుగు) 10.30; కేరళ స్టోరీ(తెలుగు)-01.35; మేమ్ ఫేమస్ 04.30, 07.20; ఫాస్ట్ ఎక్స్ (తెలుగు- 3డీ) 10.25

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1: ఫాస్ట్ ఎక్స్ (ఇంగ్లీష్- 3డీ) 10.30,7.10; 2018(తెలుగు) 01.00,10.05; ఫాస్ట్ ఎక్స్ (తెలుగు- 3డీ) 04.10

స్క్రీన్-2: ది లిటిల్ మెర్మైడ్(ఇంగ్లీష్-3డీ)- 10.25, 07.35; ది కేరళ స్టోరీ (తెలుగు) 01.20-బిచ్చగాడు2 4.20; ఫాస్ట్ ఎక్స్ (తెలుగు- 3డీ) 10.30

స్క్రీన్-3: జేత్ర 11.05; మళ్లీ పెళ్లి 01.40,07.40; మేమ్ ఫేమస్ 04.30,10.30

స్క్రీన్-4: ది కేరళ స్టోరీ (తెలుగు) 10.35, మెంటో(తెలుగు) 01.35,10.00; గ్రే ది స్పై హూ(తెలుగు) 04.10; 2018(తెలుగు) 06.50

దేవి	బిచ్చగాడు2
నటరాజ్	మళ్లీ పెళ్లి
లలితామహల్	మేమ్ ఫేమస్
విజయ్	2018(తెలుగు)